

అనుదినం.. జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్

08 పేజీలు | ఆదివారం 19 నవంబర్ 2023 | www.navatelangana.com

జుక్కల్ బరిలో 17 మంది అభ్యర్థులు

- పదిమంది పార్టీల అభ్యర్థులు.. ఏడుగురు స్వతంత్రులు
- పోటీపడే అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు



8లో...

సుప్రీంకోర్టులో పిటిషన్‌పై ఆగ్రహం

- యాజమాన్యం కార్మికులకు కుచ్చుటోపీ పెట్టే ప్రయత్నం
- నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ ఎదుట నిరసన చేపట్టిన కార్మిక సంఘం నాయకులు



8లో...

మార్పు కావాలంటే.. కాంగ్రెస్ రావాలి

బీఆర్ఎస్ తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చింది

- గజ్వేల్‌లో ఓడిపోతాననే భయంతోనే కేసీఆర్ కామారెడ్డిలో పోటీ
- టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి
- కామారెడ్డి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-భిక్కనూర్/రాజంపేట్

రాష్ట్రంలో మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. నియంత, అవినీతి, కుటుంబ పాలనను బొంద పెడితేనే రాష్ట్రంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారని ఆయన తెలిపారు. బీఆర్ఎస్‌ను తాగుబోతుల రాష్ట్రంగా మార్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని విమర్శించారు. గజ్వేల్‌లో ఓడిపోతాననే భయంతోనే సీఎం కేసీఆర్ కామారెడ్డిలో పోటీ చేస్తున్నారని.. కేసీఆర్‌ను ఓడించేందుకే తాను కామారెడ్డి నుంచి పోటీచేస్తున్నట్టు స్పష్టం చేశారు. శనివారం కామారెడ్డి జిల్లాలోని రాజంపేట్, భిక్కనూర్ మండల కేంద్రాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల్లోని ఇతర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.



కార్నర్ సమావేశంలో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

వార్త మెయిన్ పేజీలో...

కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతే..

- సీఎం కేసీఆర్‌ను గెలిపించండి
- రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్
- కామారెడ్డి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం



రోడ్‌షోకు హాజరైన జనం



మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-భిక్కనూర్/దోమకొండ

'కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మేనిఫెస్టోలో పెట్టిండ్రు. అదే జరిగితే లంచగొండుల, పైరవీకారుల దందా మొదలవుతుంది. కాంగ్రెస్‌ను నమ్మితే ప్రజల బతుకులు అధోగతే అవుతుంది. కాంగ్రెస్ పార్టీ దేశంలో 55 ఏండ్ల పరిపాలనలో ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రాష్ట్రం అంధకారంలోకి పోతుంది. రైతులు, ప్రజల సంక్షేమానికి కృషిచేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి.' అని రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం కామారెడ్డి నియోజకవర్గంలోని భిక్కనూర్ మండలం పెద్దమల్లారెడ్డి, కాచాపూర్ గ్రామాలతో పాటు, బీబీపేట్ మండల కేంద్రం, మాందాపూర్ గ్రామంలో రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడారు.

వార్త మెయిన్ పేజీలో...

ప్రతి ఓటర్‌కూ స్లిప్పులు అందించాలి

- తప్పుడు వ్యక్తులకు అందిస్తే బీఎల్‌ఓలపై కఠిన చర్యలు
- కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-లింగంపేట్

శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఓటర్ స్లిప్పులను ప్రతి ఓటర్లకు అందించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ వి పాటిల్ బీఎల్‌ఓలకు సూచించారు. మండలంలోని లింగంపేట్, ఐలాపూర్ గ్రామాన్ని శనివారం ఆయన సందర్శించారు. గ్రామంలోని 178, 179 పోలింగ్ బూతుల పరిధిలో ఓటర్ స్లిప్పుల పంపిణీపై బీఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ స్లిప్పులు ఓటర్లకు కాకుండా ఇతర వ్యక్తులకు అందించినట్లు ఫిర్యాదులు వస్తే బిఎల్వోలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు. ఓటర్ స్లిప్పులు ఓటర్‌కు అందించిన అనంతరం కచ్చితంగా సంతకాలు తీసుకోవాలని సూచించారు.



ఓటరు స్లిప్పులను అందజేస్తున్న కలెక్టర్

మిగతా 6లో...

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆగమైపోతాం

- తెలంగాణ వచ్చాక ఎంతో అభివృద్ధి చేశాం
- కారును గెలిపిస్తే సౌభాగ్యలక్ష్మి ద్వారా రూ.3వేలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ-కంఠేశ్వర్/మాక్లూర్/రెంజల్

గ్యారెంటీ పథకాలతో ముందుకు వచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలందరూ ఆగమైపోతారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ వచ్చాక ఎంతో అభివృద్ధి చేశామని చెప్పారు. కారును గెలిపిస్తే సౌభాగ్యలక్ష్మి ద్వారా రూ. 3వేలు ఇస్తామని చెప్పారు. శనివారం నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని సాటాపూర్‌లో నిర్వహించిన సభలో, మాక్లూర్ మండలంలోని మానిక్‌బండార్, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షోలో ఆయన పాల్గొని మాట్లాడారు.



ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

వార్త మెయిన్ పేజీలో...

కాంగ్రెస్‌లో సొసైటీ డైరెక్టర్ చేరిక



కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మదన్‌మోహన్

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, సొసైటీ డైరెక్టర్ గొల్లపల్లి లక్ష్మాగౌడ్, అధికార పార్టీలో తట్టుకోలేకనే, కల్వకుంట్ల మదన్మోహన్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు శనివారం వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వడ్ల లక్ష్మణ్, సొసైటీ వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆటోడ్రైవర్లు

నవతెలంగాణ-మాచారెడ్డి

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పట్ల ఆకర్షితులైన ఆటో డ్రైవర్ యూనియన్ అసోసియేషన్ మాచారెడ్డి సభ్యులు రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. మాచారెడ్డి చౌరస్తా నుంచి చిన్న మల్లారెడ్డి వరకు 60 ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ లీడర్స్ మాట్లాడుతూ.. ఇప్పటికీ ఇన్ని ప్రభుత్వాలు వచ్చి వెళ్లినవి కానీ ఆటో కార్మికుల కోసం ఆలోచించిన ప్రభుత్వం లేదని అన్నారు. ఇపుడు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రతి ఆటో సభ్యునికి సంవత్సరానికి 12000 ప్రతి మేజర్ సిటీలో ఆటోనగర్ ఏర్పాటు ఆటో సంక్షేమ బోర్డు, ఇప్పటివరకు ఉన్న ట్రాఫిక్ చలాన్లపై 50శాతం రాయితీ ప్రకటించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఇంత మేనిఫెస్టోను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు యూనియన్ సభ్యులు తెలియజేశారు.

బిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించండి

- మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



కరపత్రాలను పంపిణీ చేస్తూ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

బిఆర్ఎస్ అభ్యర్థిని జాజాల సురేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం, అల్మాజీపూర్ గ్రామాల్లో శనివారం బిఆర్ఎస్ నాయకులు గడప గడపకు తిరుగుతూ బిఆర్ఎస్ అమలు చేసే మేనిఫెస్టోలో అంశాలను వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే జాజల సురేందర్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ప్రత్యేక నిధులతో ఎంతో అభివృద్ధి చేశారని మరోసారి బిఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉష గౌడ్, డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి కృషి

- ప్రచారంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్



ప్రచారంలో ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-గాంధారి

అన్ని వర్గాల అభివృద్ధికి కృషిచేస్తుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. మండలంలోని నేరెల్, నాగ్లూర్, నాగ్లూర్ తాండ, నేరెల్ తాండలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమడుగు సురేందర్ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళ హరతులతో ఆయనకు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేశారని, ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి కొనసాగించారని అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు రైతుబంధు, రైతుబీమా, వృద్ధులకు రెండువేల పింఛన్ తదితర సంక్షేమ పథకాలు అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలంగాణ పౌరులుపై ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండలంలోని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పదవ తరగతిలో 10/10 జిపిఏ సాధించాలి

- మండల విద్యాశాఖ అధికారి రామస్వామి



సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

నవతెలంగాణ-తాడ్వాయి

విద్యార్థులు పదవ తరగతిలో 10/10 జిపిఏ సాధించాలని మండల విద్యాశాఖ అధికారి రామస్వామి అన్నారు. మండలంలోని కృష్ణాజివాడి సెకండరీ పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి రామస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులు తల్లిదండ్రులచే సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు ఇంటి వద్ద సెల్ ఫోన్స్ ఇతర పనులు చెప్పకుండా చూడాలని అన్నారు. పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఇంటి వద్ద పిల్లలను చదివించేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం విద్యార్థుల స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఏఎస్ఐ మృతి



నవతెలంగాణ-మాచారెడ్డి

మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వాసి లలిత (54) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మూడు రోజుల క్రిందట తీవ్ర అనారోగ్యానికి గురైన లలితను హైదరాబాద్‌లోని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విషమించి అక్కడ మృతి చెందింది. కాగా ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించారు.

సేవభావం నచ్చి.. మదన్ మోహన్ రావుకు మద్దతు

- టిడిపి నాయకులు



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

నవతెలంగాణ-రామారెడ్డి

కరోనా కష్టకాలంలో అంబులెన్సులు, ఆక్సిజన్ అందజేసి ప్రాణాలను కాపాడిన మదన్మోహన్‌రావుకు ఎల్లారెడ్డి టిడిపి పూర్తి మద్దతును ఇస్తుందని ఆ పార్టీ నాయకులు మహేష్ అన్నారు. మండల కేంద్రంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్లో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయటం లేదని పార్టీ నిర్ణయానికి కట్టుబడి, పార్టీ 20 సంవత్సరాలు అధికారంలో లేకున్నా, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని చెప్పారు. సేవభావంతో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 6000 మంది యువతకు ఉపాధి కల్పించిన మదన్ మోహన్‌రావుకు పూర్తి మద్దతును ప్రకటించారు. కార్యక్రమంలో సదాశివనగర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, రామారెడ్డి మండల అధ్యక్షులు లింగం, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. తమ అమూల్యమైన ఓటును రెండోసారి ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్‌కు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ ప్రచారంలో మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డికి తరలిన బీఎస్పీ నాయకులు



బోధన్ నుంచి తరలివెళ్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్/సదాశివనగర్

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో శనివారం ఎన్నికల ప్రచార సభకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విచ్చేస్తుండడంతో బోధన్ నియోజకవర్గ నుంచి బిఎస్పి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో వాహనాలలో తరలి వెళ్లారు. బోధన్ నియోజకవర్గ నాయకులు అసెంబ్లీ ఇంచార్జ్ సింగడి పాండు, జిల్లా ఇంచార్జి గైని గంగాధర్, సుభాష్, రవి, నరేష్, సాయిలు, గంగాధర్ తదితరులు తరలివెళ్లారు.

సదాశివనగర్ : మండలంలోని పలు గ్రామాల నుండి శనివారం బి.య ఎస్.పి సమావేశానికి కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివె ళ్లారు.

ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చుక్కాపూర్‌లో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-మాచారెడ్డి

మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మినుకూరి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను పథకాలను ప్రచారంలో ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మిద్దె నవీన్‌గౌడ్, ఇందూరి నరేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బాలనర్సు, బాలకిషన్ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో మనమే టాప్

- మండల అధ్యక్షులు చిలువేరి దాస్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గత పదేళ్లుగా రాష్ట్రం లో అమలౌతున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు కావడంలేదని, అన్నింటిలో మనమే టాప్ గా ఉన్నామని బిఅర్ఎస్ ఇందల్ వాయి మండల అధ్యక్షులు చిలువేరి దాస్ అన్నారు. శనివారం ఇందల్ వాయి మండలంలోని ఎల్లారెడ్డి పల్లి, లోలం గ్రామలలో గడపగడప కు బిఅర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చిలువెరి దాస్ మాట్లాడుతూ ప్రతి గడపగడపకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చేసిన, చేపట్టనున్న పథకాలను వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీ తో బాజిరెడ్డి గోవర్ధన్ ను గేలిపించలని సూచించారు.రైతులకు 24 గంటల పాటు ఉచిత కరెంటు, పెళ్ళైన ఆడపిల్లలకు మేన మామ కట్నం లో భాగంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అందజేస్తున్నమని వివరించారు.వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు వికలాంగులకు,



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు

బీడీ కార్మికులకు పెన్షన్ అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రేండు సార్లు భారీ మెజార్టీ తో విజయం సాధించారని,ముడవ సారి మంచి మెజారిటీ తో గేలిపించుకుంటే మంత్రి పదవి ఖాయమని చిలువెరి దాస్ ధీమా వ్యక్తం చేశారు.కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించుకోనే బాధ్యత ఉందన్నారు.పెద, నీరుపేద లకు బాజిరెడ్డి గోవర్ధన్, రాష్ట్ర ప్రభుత్వం కోండంత అండగా ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధర్, తాళ్ల రాజు, డాక్టర్ సామల రాజేష్, బీఅర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గడ్కోల్ శ్రీనివాస్, మహిళా మండల అధ్యక్షురాలు పులి వసంత, ఎంపిటిసి బాబు రావు,నాగెల్లి గంగాధర్, దొండి గణేష్, కాటిపల్లి శ్యామ్, కిషన్, వడ్ల కిషన్, పందేన కుంట నవీన్, మూలుగు సాయిలు, నవీన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాలుగవ వార్డులో ఇంటింటికి ప్రచారం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్ 4వ వార్డులో గడప గడపకి ప్రచారం శనివారం విస్తృతంగా నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా ఆశన్న గారి జీవన్ రెడ్డిని గెలిపించి అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో అల్లూరి గంగారెడ్డి, కామణి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఇసిలో టాటా స్త్రివ్ ప్రాంగణ నియామకాలు



ఎంపికైన విద్యార్థులతో సంస్థ సభ్యులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మాణిక్ బండార్ శివారులో గల విజయ్ రూరల్ ఇంజినీరింగ్ కళాశాలలో టాటా స్ట్రివ్ సంస్థ అధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు శనివారం చేపట్టారు. బీటెక్ చదివిన 22 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. టాటా స్ట్రివ్ సంస్థ ప్రతినిధి బాషా మాట్లాడుతూ టాటా టెక్నాలజీస్ సంస్థలో వివిధ విభాగాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను కళాశాల ప్రాంగణం ద్వారా నియమించడానికి ఇతర ప్రాంతాల్లో ఉన్న ఇంజినీరింగ్ కళాశాలలో చదివే విద్యార్థులకు అవకాశాలు కల్పించేందుకు వీఆర్ఈసి కళాశాలలో ప్రాంగణ నియామకం చేపట్టామన్నారు. ఎంపికైన విద్యార్థులను, అలాగే ప్రాంగణ నియామక ప్రక్రియ చేపట్టిన కళాశాల ప్లేసెమెంట్ ఆఫీసర్ డా. శ్రీకాంత్, కళాశాల చైర్మన్ నరేందర్ రెడ్డి, సెక్రెటరీ డా. అమృతలత, కళాశాల ప్రిన్సిపల్ డా. గణేష్ అభినందించారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ డెలిగేట్ సెక్రటరీ జైడి చందా రవిరెడ్డి శనివారం రోజు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గులాబీ కండువా కప్పి వేముల ప్రశాంత్ రెడ్డి జైడి చందా రవిరెడ్డిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అవలంబిస్తున్న సంక్షేమ పథకాలను చూసి పార్టీలోకి వచ్చానని అన్నారు.కార్యక్రమంలో క్యాతం గంగారెడ్డి, మహేందర్ రెడ్డి, ముప్కాల్ బీఆర్ఎస్ పార్టీ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మాక్లూర్‌లో దంత వైద్య శిబిరం

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని ధర్మశాలలో మేఘన ఇనిస్టిట్యూట్ డెంటల్ సైన్సెన్ అధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. గ్రామస్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. మరి కొంత మందికి మేఘన ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతోనే వైద్యం అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ఆదిత్య, సాయితేజ, మానస, ప్రీతి, వందన, మేఘన కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మగ్గిడి పాఠశాలకు వాలీబాల్స్ వితరణ



వాలీబాల్ అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని మగ్గిడి జిల్లా పరిషత్ పాఠశాలకు గుండేటి బాలాజీ రెడ్డి 4 వాలీబాల్స్ ప్రధానోపాధ్యాయురాలు హరిత చేతుల మీదుగా శనివారం స్పాన్సర్ చేశారు. కార్యక్రమంలో గీతా, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మధు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతంపై అవగాహన

నవతెలంగాణ-బోధన్

సహకార సంఘాల బలోపేతంపై శనివారం సాలూర సొసైటీ ఆవరణలో సీఈఓ బస్వంత్‌రావు రైతులకు అవగాహన కల్పించారు. 70వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా పబ్లిక్, ప్రయివేటు సంస్థలలో సహకార భాగస్వామ్య బలోపేతం అనే అంశంపై ఈ అవగాహన సదస్సు నిర్వహించినట్టు ఆయన తెలిపారు. అనంతరం జిల్లా సహకార శాఖ అధికారులు పంపిన సందేశాన్ని రైతులకు వినిపించారు. పబ్లిక్, ప్రయివేట్ రంగ సంస్థలతో సహకార సంఘాలు ఏయే రంగాలలో భాగస్వామ్యం, బలోపేతం కావాలో, రైతు సభ్యులకు ఎక్కువగా సేవలు అందించేందుకు సహకార సంఘాల అభివృద్ధిపై వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కన్నె రమేష్, ఘంటె వీరేశం, శంకర్ పటేల్, బండె శివరాజ్, జయరాం పటేల్, రత్నెల్లి లింగయ్య, దత్తు, కాస్రెల్లి శివరాజ్, కొట్టాల చిన్నప్ప, రాజన్న, నాగేష్, సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సీఈఓ బస్వంత్‌రావు

సహాయం చేయడంలోనే తృప్తి

- పెళ్లికి పుస్తె, మట్టెల కోసం ఆర్థిక సహాయం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తనవంతుగా పెళ్లి కూతురుకు పుస్తె మట్టెల నిమిత్తం 7,300 రూపాయల ఆర్థిక సహాయంను శనివారం ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామానికి చెందిన మందుల సాయవ్వకు అందజేసి ఉదారతను చాటుకున్నారు ధర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి గోపి. నల్లవెల్లి గ్రామానికి చెందిన సాయవ్వ కూతురు పెళ్లి కోసం ఆసరాగా నిలవడానికి తన వంతుగా 7,300 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులు, బంధువులు, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి గోపికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ వెంకట్ రెడ్డి, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులు ఎల్ఐసి గంగాధర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న ఇమ్మడి గోపి

కొండకేగిన లక్ష్మీ నరసింహుడు



కార్తీక మాస బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-భీంగల్

దక్షిణ బద్రిగా పేరుగాంచిన భీంగల్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన లింబాద్రిగుట్టపై బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభమయ్యాయి. శనివారం గ్రామాలయం నుండి బోయిల పల్లకిలో, మహిళలు మంగళ హారతులు, బోనాలు, నాయి బ్రాహ్మణుల దివిటీల కాంతులు పురోహితుల వేద మంత్రాలతో ఊరేగింపుగా లింబాద్రి గుట్టకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మహిళలు భక్తులు దారి వెంబడి గోవింద నామస్మరణలతో మార్మోగింది. లింబాద్రి గుట్టపై శనివారం నుండి ఈనెల 28 వరకు కార్తీక మాస బ్రహ్మో త్సవాలు వైభ వంగా నిర్వహించనున్నట్టు నంబి వంశస్థులు తెలిపారు.

కాంగ్రెస్, బిజెపి నుండి బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని గోన్‌గొప్పుల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, బంజారా మహిళలు బీఆర్ఎస్ నాయకులు భూమేశ్వర్ నరసయ్య ఆధ్వర్యంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి మంత్రి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గతంలో ఏ నాయకుడు చేయని అభివృద్ధిని చేసి చూపించాడని, ఇందుకు తాముకూడా బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఉంటూ సీఎం కేసీఆర్ ప్రజాభివృద్ధికి ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మంత్రి గెలుపునకు నిరంతరం కృషి చేస్తామని చేరిన వారు తెలిపారు.

పెర్కిట్ చౌరస్తా వద్ద గంజాయి పట్టివేత

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్ చౌరస్తాలో అంజాద్ గంజాయి ప్యాకెట్స్ అమ్ముతున్నారనే సమాచారం మేరకు ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం పట్టుకున్నారు. అనుమానాస్పదంగా కనిపించిన అంజద్‌ను పట్టుకొని తనిఖీ చేయగా ఆయన వద్ద గంజాయిూ లభించింది. ఆయన్ను వెంటనే అరెస్టు చేసి ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి 300 గ్రాముల గంజాయిని సీజ్ చేసి కోర్టులో హాజరు పరిచారు. ఈ తనిఖీలు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్టీవెన్సన్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఏ గంగాధర్, చంద్రమౌళి హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ గౌడ్, కానిస్టేబుల్స్ దేవిదాస్, వికాస్, సందీప్, గొల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్న ఎక్సైజ్ సిబ్బంది

అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తా

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్‌నగరంలోని బోధన్ రోడ్డులోగల ఫ్రూట్ మార్కెట్‌లో కాలనీ లోని మహిళలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ శనివారం సమవేశం అయ్యారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ..మీ ఫ్రూట్ మార్కెట్ కాలనీలో చాలా సమస్యలు ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సమస్యలన్నీ తీరుస్తామని హామీ ఇచ్చారు. సోనియా గాంధీ ప్రత్యేకమైన మహిళ డిక్లరేషన్ ప్రకటించారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు కరెంటు ఉచితం, వృద్ధాప్య పింఛను కాకుండా మహిళలకు ప్రత్యేకంగా 2500 చేయూత, గృహలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే వంట గ్యాస్ అందించే స్కీము తీసుకువస్తున్నామని తెలిపారు. చదువుకునే విద్యార్థినులకు స్కూటీ, చదువుకునే పిల్లలకు ప్రత్యేకంగా ఐదు లక్షల వరకు సహాయం అందజేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని సమస్యలన్నీ పరిష్కరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, మైనార్టీ సోదరి, సోదరులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

నిజామాబాద్ పట్టణంలోని ఆటోనగర్ ఎంఆర్ గార్డెన్‌లో లారీ మెకానిక్ అసోసియేషన్ ఆటో పార్ట్స్, ఓల్డ్ మోటర్ పార్ట్స్ అసోసియేషన్స్ వారితో నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి కావలసిన సదుపాయాలన్నీ చేకూర్చి మీ సమస్యలన్నీ తీరుస్తామని హామీనిచ్చారు. కేసిఆర్ ప్రభుత్వం ప్రత్యేకమైన సముదాయాన్ని ఏర్పాటు చేసి ఇల్లు లేని వారికి ఇల్లు కట్టిస్తామని మరెన్నో హామీలు ఇచ్చి మిమ్మల్ని మోసం చేసిందన్నారు. అలాంటి పార్టీకి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని, అందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. ఆటోనగర్ కాలనీల్లో పందులు కూడా స్వైరవిహారం చేస్తున్నాయని, దీంతో ఇంట్లో నుంచి బయటకు రావాడానికి సైతం జనం జంకుతుంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆటోనగర్ కోసం స్థలాన్ని కేటాయించి అన్ని సదుపాయాలతో ఒకే సముదాయంలో అన్ని రకాల దుకాణాలు ఒకేచోట ఉండేటట్టు చూస్తానని తెలిపారు. ఇల్లు లేని వారికి ఇల్లు కట్టిచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని, ఇంటి స్థలాలు ఉన్నవారికి కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు అందిస్తామని అన్నారు. పిల్లల ఉన్నత చదువు కోసం ఐదు లక్షల రూపాయల వరకు అందిస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పది లక్షల వరకు ఉచిత వైద్య సహాయం అందిస్తామని చెప్పారు. పది సంవత్సరాల నుండి అధికారంలో ఉండి బిజెపి, బీఆర్ఎస్ మీ సమస్యలు పరిష్కరించలేదని, ఎన్నికలు రాగానే వచ్చి మాయమాటలు చెబుతున్నారని అన్నారు. అందరూ ఏకతాటిపై ఉండి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి క్రైస్తవ సంఘ నాయకుల మద్దతు..

నిజామాబాదు అర్బన్ నియోజకవర్గనికీ చెందిన దాదాపు 20 క్రైస్తవ సంఘాలు, మొత్తం 20 చర్చిలు గిడ్డియన్స్ క్రీస్తు చర్చి ఐపీసీ మొదలైన చర్చిల బాధ్యులు మహిళలు పెద్ద ఎత్తున నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీని శనివారం కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సెక్యులర్ పార్టీలకు మద్దతివ్వాలని నిర్ణయించుకున్న అందరికీ మనస్ఫూర్తిగా వందనాలు అని తెలిపారు. రాష్ట్రంలో 85 లక్షల మంది క్రైస్తవులు ఉన్నారని, వీరిలో దాదాపు 50 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, 38 నుంచి 40 సీట్లను నిర్ణయించే సత్తా మీకు ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ గురించి ప్రత్యేకమైన డిక్లరేషన్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. అందరూ కలిసికట్టుగా తన విజయానికి కృషి చేసి సమస్యలు తన ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. తన గెలుపు కోసం ప్రార్థన చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత నరాల రత్నాకర్, గడువు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


క్రైస్తవులతో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

కాంగ్రెస్ వస్తే కష్టాలే

- బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మేనిఫెస్టోలను నమ్మొద్దు
- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వేంపల్లి, కొత్తపల్లి, నల్లూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల ప్రజలు ప్రశాంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. వేంపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో అగాధపు హామీలతో ప్రజలను మోసగించేందుకు తీసుకొచ్చారని విమర్శించారు. గ్రామాల్లో పరిష్కరించని సమస్యలన్నింటినీ తాను పూర్తి చేశానన్నారు. గతంలో పని చేసిన వారు వేంపల్లికి, నల్లూరుకు కొత్త సబ్ స్టేషన్లు మంజూరు చేయించలేక పోయాయని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సబ్ స్టేషన్లు మంజూరు చేయించానని గుర్తుచేశారు. గతంలో ఇటువంటి పనులు చేయని పార్టీలే మళ్లీ గెలిస్తే అభివృద్ధి వెనుకబడిపోతుందన్నారు. అందుకే కారు గుర్తుకు ఓటు వేసి తనను, కేసీఆర్‌ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అమలుకానీ హామీలతో ఎలాగైనా అధికారంలోకి రావాలని చూస్తోందన్నారు. సీఎం కేసీఆర్ కాంగ్రెస్, బీజేపీల వారి లాగా కాకుండా చెప్పిందే చేశాడని, ఇప్పుడు కూడా అమలు చేసే విషయాలు మాత్రమే చెబుతున్నారని అన్నారు. రుణమాఫీ రైతులందరికీ పూర్తి స్థాయిలో అందుతుందని, దీనిపై ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు, నీళ్లు ఇవ్వలేకపోయారని గుర్తు చేశారు. వారి హయాంలో పంట ఎప్పుడు పూర్తిగా పండలేదన్నారు. కాంగ్రెస్ వాళ్లు తోట పంటలకు కరెంట్ ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే తానే సీఎం అవుతానని ప్రచారం చేసుకుంటున్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి కరెంటు మీద ఏ మాత్రం అవగాహన లేదని ధ్వజమెత్తారు. అమెరికాలో, ఇక్కడా మూడు గంటల కరెంటు వ్యవసాయానికి చాలని ఘంటాపథంగా చెప్పుకుంటు తిరిగిన రేవంత్‌ను, ఆ పార్టీని అధికారంలోకి తెస్తే రైతులకు కష్టాలు తప్పవని, పాత రోజులే వస్తాయని హితబోధ చేశారు. రైతుల వద్ద టెన్ హెచ్ పీ మోటర్లు ఉంటాయా.. కనీసం అవగాహ లేకుండా నోటికొచ్చింది మాట్లాడుతూ రైతులను, వ్యవసాయాన్ని చిన్నచూపు చూసేలా మాట్లాడిన రేవంత్‌ను, ఆ పార్టీని దరిదాపుల్లోకి కూడా రానీయొద్దని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మరో ఐదేండ్లు అందుబాటులో ఉంటూ ఇదే తరహాలో అభివృద్ధిని అందిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ-నర్సారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు జక్క మల్లుబాయి, మారెల్లి విష్ణు, ఉప సర్పంచులు జక్క గంగాధర్, స్రవంతి, ఎంపీటీసీ సభ్యులు వెంకట్ రాజ్, సత్యానారాయణ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జోషి ఉమ శంకర్, టి.రాజన్న, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, యువజన సంఘం నాయకులు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..


మాట్లాడుతున్న వేముల ప్రశాంత్‌రెడ్డి

ఇంటింటా
వినయ్‌రెడ్డి సతీమణి ప్రచారం



నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి సతీమణి అనన్య రెడ్డి శనివారం మున్సిపల్ పరిధిలోని 11,12 వార్డుల్లో ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని, హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె మహిళలను కోరారు. ప్రచారంలో మాజీ కౌన్సిలర్ శోభారాణి,శైలజ రెడ్డి, మమత రెడ్డి, ప్రేమలత, ఉషారాణి, చంద్రకళ,దీప,రామ్ రెడ్డి రాకేష్ రెడ్డి, బూత్ కమిటీ సభ్యులు సిక్కు రాజేష్ భరత్ అభినయ్, ప్రసాద్, భాస్కర్,దాసు, నిఖిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్ పల్లి, వెస్లీ నగర్, నాకతండాకు చెందిన పలువురు ఆయా పార్టీలను వీడి శనివారం నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు .ఈ సందర్భంగా అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రకటించిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందని తెలిపారు. పదేళ్లగా రాష్ట్రం అధోగతి పాలైందని వివరించారు. రోజు రోజుకు కాంగ్రెస్ కు అధరన పెరుగుతుందని,ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని భూపతి రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు అమృత పూర్ గంగాధర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో చేరిన పలువురు

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాల్కొండ నియోజకవర్గంలోని గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముప్కాల్ మండలానికి చెందిన డిసిసి డెలిగేట్, ప్రస్తుత వేంపల్లి సొసైటీ డైరెక్టర్ జైడి చంద రవి కొత్తపల్లి పార్టీలో చేరారు. వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు, అంక్సాపూర్ గ్రామానికే చెందిన చెంచు కుటుంబాలు కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. భీంగల్ మండలం గోన్ గొప్పుల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు మహిళలు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. సులేమాన్ ఆధ్వర్యంలో పకీర్ మైనారిటీ కమ్యూనిటీ సభ్యులు పార్టీలో చేరారు. వారికి మంత్రి ప్రశాంత్ రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనుల వివరాలను ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించి వివరించాలని సూచించారు.

బీఆర్ఎస్ అభ్యర్థులకు
గల్ఫ్ కార్మికుల మద్దతు

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నియోజక వర్గంలోని వంద గ్రామాల గల్ఫ్ కార్మిక సంఘాల ప్రతినిధులు కలిసి తమ మద్దతు ప్రకటిస్తూ తీర్మాన పత్రాన్ని శనివారం అందజేశారు. గల్ఫ్ కార్మికులకు కూడా కేసీఆర్ బీమా వర్తింపజేస్తూ ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించడం, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్న దళిత బంధు, బిసి బంధు తదితర సంక్షేమ పథకాలు గృహలక్ష్మి స్కీంలలో గల్ఫ్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ 200 మందికి పైగా గల్ఫ్ కార్మికులు మంత్రిని కలిసి తెలిపారు. గల్ఫ్ కార్మిక సంస్థ అధ్యక్షుడు కోటపాటి నరసింహనాయుడు ఆధ్వర్యంలో గల్ఫ్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికుల మద్దతు కూడాగట్టి బాల్కొండలో వేముల ప్రశాంత్ రెడ్డిని ఇతర నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తామని హామీ పత్రం అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.


తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న గల్ఫ్ కార్మికులు

బాల్కొండలో ముక్కోణపు సమరం

- ప్రచారంలో జోరు పెంచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు
- నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,21,445

నవతెలంగాణ-ముప్కాల్

సార్వత్రిక ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గంలో ముక్కోణపు సమరంలో ప్రధాన పార్టీల మధ్య పోటీ నెలకొంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ప్రస్తుతం పోటీలో 8 మంది అభ్యర్థులు ఉన్నారు. కానీ ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న వేముల ప్రశాంత్ రెడ్డి (బీఆర్ఎస్), ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి (కాంగ్రెస్), ఏలేటి అన్నపూర్ణమ్మ (బీజేపీ) మధ్య ముక్కోణపు పోటీ నెలకొంది. పార్టీ అభ్యర్థిత్వం ముందుగానే ఖరారు కావడంతో ప్రశాంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతూవస్తున్నారు. మరోవైపు 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి ఓటమి పాలైన మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ స్థానంలో, ఈసారి కాంగ్రెస్ పార్టీలో చేరిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ టికెట్ పొంది ప్రచారంలో దూసుకెళ్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ నుంచి పోటీ చేసి 42 వేల ఓట్లు పొందిన సునీల్ రెడ్డి గెలుపుపై ధీమాతో ముందుకు వెళ్తున్నారు. అలాగే ఎన్నికల ముందు నియోజకవర స్థాయి ప్రజలు బీజేపీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏలేటి మల్లికార్జున రెడ్డి బరిలో ఉంటారని భావించారు. అందుకు భిన్నంగా మాజీ ఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణమ్మ పేరు తెరపైకి రావడంతో కొంతమేర బీజేపీ శ్రేణుల్లో ఆందోళన మొదలైంది. అయినప్పటికీ బీజేపీ నేతలు ఏలేటి అన్నపూర్ణమ్మ నాయకత్వంలో పనిచేస్తున్నారు. ఎన్నికల్లో ఓ మోస్తరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మూడు జాతీయ పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్యన పోటీ రసవత్తరంగా సాగె అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా, ఏర్గట్ల, వేల్పూర్, భీంగల్, మోర్తాడ్, కమ్మర్ పల్లి మండలాలు ఉన్నాయి. 2011 గణాంకాల ప్రకారం బాల్కొండ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,16,067 మంది ఉన్నారు. అందులో మహిళా ఓటర్లు 99,933, పురుషులు 1,16,134 మంది ఉన్నారు. అయితే ఓటర్ల జాబితా సవరణ తర్వాత బాల్కొండ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,21,445 మంది ఉన్నారు. దాదాపు 5 వేల మందికి పైగా ఓటర్లు పెరిగారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవాలనే లక్ష్యంతో అభ్యర్థులు ఒకరికి మించి ఒకరు పోటీలో ముందుకు సాగుతున్నారు. జోరుగా సాగుతున్న ఈ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో విజేతను చూడాలంటే వచ్చే నెల డిసెంబర్ 3 వరకు వేచిచూడాల్సిందే.

పతి కోసం ప్రచారం



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి,నల్లవెల్లి గ్రామంలో గడప గడపకు ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపతిరెడ్డి సతీమణి వినోదిని శనివారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినోదిని ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి భారీ మెజారితో భూపతిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ అదికారంలోకి వచ్చిన వెంటనే అరు గ్యారంటీలపై మొదటి సంతకం ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలు నిరుపేదల, కులమతాలకు అతీతంగా మేనిఫేస్టోలో సంక్షేమ పథకాలను ప్రకటించారని, దానిని అమలు చేసి తీరుతామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్ ఎల్ఐసి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



టీమిండియా గెలవాలని శ్రీ సరస్వతి విద్యార్థుల ప్రదర్శన

నవతెలంగాణ-భీంగల్

ఆదివారం అహ్మదాబాద్‌లో ఇండియా, ఆస్ట్రేలియా మధ్య జరిగే క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్లో టీమిండియా జట్టు గెలవాలని కోరుతూ పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ విద్యార్థులు ఆల్ ది బెస్ట్ టీం ఇండియా వరల్డ్ కప్ 2023 అక్షరాల ప్రదర్శనను చేశారు. టీమిండియా జట్టు ప్రపంచ కప్‌ను సాధించి కోట్లాదిమంది భారతీయ ప్రజల కలలను సాకారం చేయాలని కోరుకుంటున్నట్లు ప్రధానోపాధ్యాయుడు, ఏవో రవికుమార్, నర్సారెడ్డిలు తెలిపారు

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

- పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ అభ్యర్థి వినయ్‌రెడ్డి



ఆర్మూర్ : కాంగ్రెస్ పార్టీ కండువాలు వేస్తున్న వినయ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్/ఏర్గట్ల

నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో శనివారం డొంకేశ్వర్, నందిపేట్, ముల్లంగి, మాక్లూర్, మాందాపూర్, ఆర్మూర్, పెర్కిట్, గ్రామాల్లోని బీఆర్ఎస్, బీజెపి నాయకులు, కార్యకర్తలు వందమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ మేనిఫెస్టోకు ఆకర్షితులై చాలామంది బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కార్యకర్తలు ఆకర్షితులై, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే అమలు చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని గ్రామాల నాయకులు కార్యకర్తలు తెలిపారు. పోశెట్టి, రవికాంత్, దయాకర్ రావు,గంగాధర్ గౌడ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : తాళ్ళ రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోటగిరి రామగౌడ్ శనివారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రమాగౌడ్ మాట్లాడుతూ... ముత్యాల సునీల్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. పార్టీ మండలాధ్యక్షులు దేవరెడ్డి, నాయకులు ఆడేం గంగాప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే

వరికి క్వింటాకు రూ.500 బోనస్

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు వరి పంటకు ప్రతీ క్వింటాలుకు 500 బోనస్ అందజేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, 3 లక్షల వరకు వడ్డీ లేని రుణం కల్పిస్తామని తెలిపారు. పంట పెట్టుబడి సహాయం కింద ఎకరానికి ప్రతి సంవత్సరానికి రూ.15వేలుం అందిస్తామన్నారు. శనివారం వేల్పూర్ మండలం అంక్సాపూర్, లక్కోరా, ఆక్లూర్ గ్రామాలలో ముత్యాల సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ మంత్రి ప్రశాంత్ రెడ్డి బాల్కొండ ప్రజలను నిలువు దోపిడీ చేశారన్నారు. ఒకే కాంటాక్టర్‌ను పెట్టుకొని కోట్ల రూపాయల దోపిడీ చేశారని విమర్శించారు. పసుపు పంటను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేస్తామని మాయ మాటలు చెప్పి మోసం చేశారని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఒక అవకాశం ఇవ్వాలని, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ. 12వేల సాయం అందిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామన్నారు. ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. చేయూత పథకం ద్వారా పింఛను రూ.4వేలు, ఆరోగ్య పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో అహంకారాన్ని అంతమొందించి ప్రేమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా గెలిపించాలని, నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముత్యాల సునీల్‌కుమార్

పదేండ్ల కింద ఎట్లుండే.. ఇప్పుడెట్లుంది

- సాగు, తాగు నీటికి ధోకాలేదు
- ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-ధర్పల్లి

ఈ ప్రాంత ప్రజలకు 1986 నుండి తనకు ఎనలేని సంబంధం ఉందని, పదేండ్ల కిందఎట్లుండే.. ఇప్పుడెట్లుంది తెలంగాణ అని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శనివారం అయన మండలంలోని మద్దుల్ తండా, వాడి, హొన్నజీపేట్, కొటాల్ పల్లి, నడిమితండా, గుడి తండా, సీతాయిపేట్, చేరు తండా, ఇంద్ర నగర్ తండా, గుడి తండా, గోవింద్ పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనకు గ్రామ గ్రామాన ప్రజా మంగళ హారతులతో,బోనాలు డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆయన గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరించి రానున్న రోజుల్లో చేయవలసిన అభివృద్ధి పనులకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఒక్క చాన్సు ఇవ్వండని అంటున్నారు.. వారి మాటలు నమ్మితే మోసపోతామని అన్నారు. 14 సార్లు ఇచ్చాము ఏం చేశారని నిలదీయాలని అన్నారు. కన్నతల్లికి అన్నం పెట్టనోడు పిన తల్లికి బంగారు గాజులు చేయిస్తానంటే నమ్ముతామా.. అని అన్నారు. కల్యాణలక్ష్మి ద్వారా ఆడబిడ్డలకు కేసీఆర్ ప్రభుత్వం 1 లక్ష 116 ఇస్తుంటే దానికి కాంగ్రెస్ వాళ్ళు లక్షతో పాటు తులం బంగారం ఇస్తామంటున్నారు అది అసలు బంగారమా.. నకిలీ బంగారమా ప్రజలే గుర్తించాలని అన్నారు. చీమన్ పల్లిలో తాను పెద్ద బంగ్లా కట్టానని, పెట్రోల్ బ్యాంకు పెట్టానని కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం చేస్తున్నాడు, వాటికీ నేను ఆయనకు ఇచ్చేస్తా.. ఆయనకు జిల్లాకేంద్రంలో ఉన్న బంగ్లా నాకు ఇస్తాడా అని ప్రశ్నించారు. తనకు ఎమ్మెల్యే పదవి ఉండి రెండున్నర కోట్ల ఆస్థి ఉంది.. మరి నీకేం పదవి లేనిదే 43 కోట్ల ఆస్థి ఉంది.. అదెక్కడిదని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని, మూడోసారి కేసీఆర్ ప్రభుత్వం రానున్నదని ధీమా వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

రానున్న కేసీఆర్ ప్రభుత్వంలో సౌభాగ్య లక్ష్మి పథకంలో అరుహులైన ప్రతి మహిళకు 3 వేల పింఛన్ రానున్నదని, బీడీ కార్మికులకు కటాఫ్ తేదీని తొలగించి ప్రతి కార్మికురాలికి పింఛన్ వస్తుందని అన్నారు. సన్న బియ్యం, ఓబిసి కులాల్లో పేదలకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు రానున్నాయని అన్నారు.

కొత్త ప్రభుత్వం రాగానే గిరిజనులకు భూమిలేని పేద గిరిజనులకు పోడు పట్టాలు అందిస్తామని అన్నారు. మరోసారి భారీ మెజారిటీతో గెలిపించి మన ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్, ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, రాజ్పాల్, అబ్దుల్ మజీద్, సర్పంచులు దేవేందర్, బాగవ్వ, హొన్నజీపేట్ సొసైటీ చేర్మెన్ రాజేందర్ రెడ్డి, చెలిమెల మల్లికార్జున్, ఆర్మూర్ పెద్ద బాలరాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు అవగాహన



హాజరైన ప్రాసిక్యూటర్లు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జి. వైజయంతి ఆదేశాల మేరకు శనివారం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి. లక్ష్మీ నర్సయ్య నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని కోర్టుల్లో విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో బాలల లైంగిక వేధింపుల చట్టం, మాదక ద్రవ్యాల నిరోధక చట్టం వైట్ కాలర్ చట్టాల గురించి, కేసులలో తీసుకోనవలసిన జాగ్రత్తల గురించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీనర్సయ్య వివరించారు. ఆర్థిక నేరాల, వైట్ కాలర్ చట్టం గురించి బోధన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ సమ్మయ్య వివరంగా తెలిపారు. ప్రతి పబ్లిక్ ప్రాసిక్యూటం నేరస్తులకు శిక్షపడేటట్లు కృషి చేయాలని కోరారు. సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవిరాజ్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు బంటు వసంత్,నంద రమేష్, జి. శ్యామావు, కావేటి శేషు, అందె శ్రీనివాస్, నిమ్మ దామోదర్ రెడ్డి, డా? పి. సామయ్య,మహ్మద్ రహిముద్దిన్, డి. వీరయ్య, భూసారపు రాజేష్ గౌడ్, అశోక్ శివరాం నాయక్, చిదిరాల రాణి,పొరిక రాజేశ్వరి పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొల్పనున్న నర్సరీ లను శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు నాయక్ అమ్మన్‌పల్లి, ఎల్లారెడ్డి పల్లి, లోలం, మల్లాపూర్ గ్రామాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. లోటుపాట్లు లేకుండా నర్సరీని నెలకొల్పే విధంగా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ మోతిరం, కార్యదర్శులు సువార్త, అనూష, తదితరులు ఉన్నారు.

బస్సు షెల్టర్ నిర్మాణం కోసం ముందుకు రావడం హర్షణీయం



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో బస్ షెల్టర్ నిర్మాణం కు శనివారం భూమి పూజ చేశారు. గ్రామంలోని బస్ స్టాండ్ ప్రాంతం లో బస్ షెల్టర్ నిర్మించడానికి దాత బచ్చు ప్రసాద్ ముందుకొచ్చారని, తన తండ్రి బచ్చు గంగారాం, తమ్ముడు బచ్చు శ్రీనివాస్ స్మారకర్థం ఈ బస్ షెల్టర్‌ను నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచ్ విజయ లక్ష్మి లక్ష్మారెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. బస్ షెల్టర్ నిర్మాణ కోసం అయ్యే ఖర్చును పూర్తిగా బచ్చు ప్రసాద్ భరిస్తున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నోముల విజయ లక్ష్మారెడ్డి, దాత బచ్చు ప్రసాద్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మిద్దె నర్సయ్య, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ధర్మపురి, ప్రధాన కార్యదర్శి దాసు కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి ఓటర్‌కూ స్లిప్పులు అందించాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రతి ఇంటికి ఓటరు గైడ్‌తో పాటు సి విజిల్ కరపత్రాలను అందించాలన్నారు. 18 సంవత్సరాలలోపు వారికి సి విజిల్స్ కరపత్రాలు అందించవద్దని సూచించారు. ప్రతి ఓటరు ఈనెల 30వ తేదీన తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి ప్రయత్నిస్తే వారి ఫోటోలను తీసి యాప్‌లో పొందుపరచాలన్నారు. గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు ప్రలోభాలకు గురిచేసే వారిపై చర్యలు తీసుకుంటామని సూచించారు. ఫిర్యాదులు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి విజిల్ కరపత్రాన్ని ఓటర్లకు పంపిణీ చేశారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ చంద్ర రాజేష్, బీఎల్వోలు ఉన్నారు.

అవినీతి, ఫాసిస్టు, మతతత్వ పార్టీలను ఓడించాలి

● పోస్టర్లను ఆవిష్కరించిన సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలను ఓడించాలని పిలుపునిస్తూ సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా నగర కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కిన కెసిఆర్ సర్కార్‌ను ఓడించాలన్నారు. పది సంవత్సరాలుగా అవినీతి, నియంతృత్వ విధానాలతో కార్మికులను నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అన్ని వర్గాల ప్రజలను కేసిఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చీకటి ఒప్పందంలో భాగంగా ఫాసిస్టు మతతత్వ బిజెపి, ఎంఐఎం పార్టీలు మద్దతిస్తున్నాయన్నారు. వీరు పరస్పరం ఒకరికి ఒకరు తమ పార్టీ ప్రయోజనాలే పరమావధిగా పావులు కలుపుతు న్నారన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి ఓట్ల కోసం సీట్ల కోసం ఈ మూడు పార్టీలు కుట్రలు పన్నుతున్నా యన్నారు. నిరంకుశ ఫాసిస్టు మతోన్మాద విధానాలను అవలంబిస్తున్న టిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం పార్టీలను ఓడించాలని, వారిని ఓడించగలిగే సమీప ప్రత్యర్థిని గెలిపించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రవ్యా ప్తంగా ఇదే విధానంతో ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు వి.గోదావరి, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంధ్యారాణి, ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు కిషన్, మురళి, కిరణ్, విటల్, లక్ష్మీకాంత్, పిఓడబ్ల్యూ నాయకురాలు నర్సక్క తదితరులు పాల్గొన్నారు.

లాలన వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అంకాపూర్ గ్రామంలోని లాలన వృద్ధాశ్రమంలో వృద్ధులకు శనివారం దుప్పట్లు, వాకర్ స్టాండ్స్, పండ్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గోపి కృష్ణ పట్వారి మాట్లాడుతూ.. మా వంతు సేవలు ఆశ్రమానికి ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రాజెక్ట్ చైర్మన్ అండ్ స్పాన్సర్ పట్వారి తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ రోటరీ సభ్యులు, పుష్పకరావు ప్రవీణ్ పవార్, గోనె దామోదర్, వన్నెల్ దాస్ రాము, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన వ్యక్తిని ఆదరించండి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని 120వ బూత్ లో శనివారం బూత్ ఇంచార్జ్ రేంజర్ల మహేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడపగడపకు బీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ ఇంచార్జ్ మహేందర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిని కాంక్షించే ప్రజలు అభివృద్ధి చేసిన వ్యక్తిని ఆదరించాలని అన్నారు. గ్రామంలో కోట్ల రూపాయలతో మంత్రి ప్రశాంత్ రెడ్డి గతంలో ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలను అందించాడని, అలాంటి వ్యక్తిని ప్రజలు ఆశీర్వదించి మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. గ్రామంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విన్నవించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి అశోక్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని పల్లికొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గంగాధర్, మహేశ్, రమేష్, లింబాద్రి, దశరథ్, లక్ష్మణ్‌తోపాటు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు నిరంతరం కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమలాపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని కమలాపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి సస్పెన్షన్ చేస్తున్నట్లు ఎంపీడీవో సాజిద్ అలీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన గత కొంతకాలంగా విధులకు గైర్హాజరు కావడంతోపాటు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుండడంతో విధుల నుండి తాత్కాలికంగా సస్పెన్షన్ చేస్తున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఉపాధి హామీ విధుల పట్ల ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

వాటర్ ఫ్రీజర్ వితరణ



ఫ్రీజర్ అందజేస్తున్న బ్యాంక్ పాంగ్ర శాఖ సిబ్బంది

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గం(పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కెనరా బ్యాంక్ పాంగ్ర శాఖ వారు, విద్యార్థులకు చల్లని నీటికోసం ఫ్రీజర్‌ను సి ఆర్ఎస్ పథకంలో భాగంగా అందజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ బి.శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది, ప్రధానోపాధ్యాయుడు శంకర్ పాల్గొన్నారు.

ఓటు ప్రాధాన్యతపై మాదిరి ఎన్నికలు



గెలుపొందిన విద్యార్థులను సత్కరించిన పాఠశాల యాజమాన్యం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లి నలంద హై స్కూల్‌లో శనివారం విద్యార్థులకు మాక్ ఎలక్షన్స్ (మాదిరి ఎన్నికలు) నిర్వహించారు. ఎన్నికల పట్ల అవగాహన కల్పించడం కోసం, ఓటు యొక్క ప్రాధాన్యత ఎన్నికల నియమా వళి అభ్యర్థికి కావలసిన అర్హతలు, ఓటు హక్కుకు కావలసిన అర్హతలు, ఎలాంటి అభ్య ర్థిని ఎన్నుకోవాలి. ఇలాంటి విషయాలు విద్యార్థి దశ నుంచే తెలియ జేయాలనే ఉద్దేశంతో ఈ మాక్ ఎలక్షన్స్ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నా మని, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు మాక్ ఎలక్షన్స్ నిర్వహించామని తెలిపారు. ఈ ఎన్నికలు ప్రతి ఏటా నిర్వహించి ఇందులో విజయం సాధించిన విద్యార్థులను హెడ్ బాయ్,హెడ్ గర్ల్‌గా నియమిస్తున్నామని పాఠశాల యాజ మాన్యం ప్రసాద్, సాగర్ తెలిపారు. పాఠశాల యాజమాన్యం రిబ్బన్ కట్ చేసి ఎలక్షన్ ప్రారంభించారు. ఐదవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హెడ్ బాయ్ ఎలక్షన్లో భాగంగా అత్యధిక ఓట్లు సాధించి సింగారం లిఖిత్ హెడ్ బాయ్ గా ఎన్నికయ్యారు. హెడ్ గర్ల్ ఎలక్షన్లో మెర్గాడ్ పావని హెడ్ గర్ల్ గా ఎన్నికయ్యారు. వీరిని పాఠశాల యాజమాన్యం సత్కరించి బాధ్యతలు అప్పగించారు.

c m y k

కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు

● బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెలే హన్మంత్ షిండే

నవతెలంగాణ-జుక్కల్

కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దని జుక్కల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెలే హన్మంత్ షిండే అన్నారు. శనివారం మండలంలోని లాడేగాంలో యువనాయకుడు రాజశేఖర్ పటేల్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంత్ షిండే మాట్లాడుతూ.. మొదట బీటీ రోడ్డు పని పూర్తి కానందుకు క్షమించాలని గ్రామస్తులను కోరారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత లాడేగాం గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. అదేవిధంగా గ్రామానికి ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగుతాయని సూచించారు. హ్యాట్రిక్ విజయం సాధించిన తర్వాత



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

విడతల వారీగా రైతుబంధు, ఆసరా పెన్షన్ పెంచుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అశ్వీని పటేల్, మండల సీనియర్ నాయకులు నీలుపటేల్, సాయాగౌడ్, మాదారావ్ దేశాయి, రామ్‌రావ్ నాయిక్, విజయ్ పటేల్, సందీప్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు..

మండలంలోని పలు గ్రామాలలో ఇతర పార్టీల నుంచి వందలాదిగా బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెలే హన్మంత్‌షిండే సమక్షంలో చేరారు. ఖండేబల్లూర్ 40 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి సర్పంచ్ మహనంద దేశాయి, నాయకుడు శివరాజ్ దేశాయి ఆధ్వర్యంలో పార్టీలో చేరగా.. హన్మంత్‌షిండే వారిని పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో కాంగ్రెస్ సీనియర్ గ్రామ నాయకుడు హన్మారెడ్డి ఉన్నారు. అదేవిధంగా పెద్దఎడ్గిలో 20మంది కాంగ్రెస్, బీజేపి పార్టీ నుంచి చేరారు.

కాంగ్రెస్‌లో చేరిన యువకులు



కాంగ్రెస్‌లో చేరిన యువత

నవతెలంగాణ-ఎడపల్లి

బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎడపల్లి గ్రామానికి చెందిన సుమారు వందమంది యువకులు శనివారం కాంగ్రెస్‌లో చేరాడు. గతంలో మంత్రిగా పనిచేసి జిల్లాకు మెడికల్ కళాశాలతో పాటు 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేసినట్లు యువకులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు బిల్ల రామ్మోహన్ ఆలీ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు నీరందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, మంగళ్‌పహాడ్ ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్, తాటి సంతోష్ గౌడ్, జయరాం, చిన్న సాయిగౌడ్, కర్ణాకర్‌గౌడ్, మాజీ సర్పంచ్ చీపూర్ గంగాధర్‌గౌడ్, బండ లింగారెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాన్సువాడ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. చేతి గుర్తుకు ఓటు వేయాలని గ్రామ అధ్యక్షులు గోపి, కార్యదర్శి కృష్ణ నీరడి ప్రజలను కోరారు.

'ఉన్నతి, లక్ష్య' పరిశీలన

నవతెలంగాణ-బోధన్/రెంజల్

ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలు అమలవుతున్న తీరును శనివారం రాష్ట్ర పరిశీలకులు సంజీవ్, జిల్లా కమ్యూనిటీ మొబైలేజేషన్ అధికారి శ్రీనివాస్, బోధన్ మండలంలోని కల్దుర్కి, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పరిశీలించారు. తరగతిగదిలో విద్యార్థులతో పాటు కూర్చొని ఉపాధ్యాయుల బోధన పనితీరును పరిశీలించి సూచనలు చేశారు. ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల లక్ష్యాలను ఉపాధ్యాయులకు పరిశీలకులు సంజీవ్ వివరించారు. అనంతరం కల్దుర్కి ప్రాథమిక పాఠశాలలో జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. వారి వెంట ఎంఈఓ నాగనాథ్, మండల నోడల్ అధికారి నాగయ్య, ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు, ఉపాధ్యాయులు అంబెల్లి శంకర్, సీఆర్పీ బాబు ఉన్నారు.



ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్న పరిశీలకులు

రెంజల్ : మండలంలోని ఆదర్శ పాఠశాలలో స్టేట్ అబ్జర్వర్ సంజీవ్ కుమార్ ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల బోధన విధానంపై అవగాహన కల్పించారు. ఉన్నతి లక్ష్యంపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నతిపై ఉపాధ్యాయుల సందేహాలను నివృత్తి చేశారు. బోధన విధానం, సామర్థ్యాల సాధన గురించి సలహాలు సూచనలను ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బలరాం, సెక్టార్ సీఎంవో శ్రీనివాసరావు, సిఆర్‌పి గంగాధర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఎఫ్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-భిక్కనూర్/కామారెడ్డి

మండలంలోని జంగంపల్లి, గుర్జకుంట గ్రామంలో సిరిగాద సబితా, గంగమని, స్వామి, భారతి తమ బృందాలతో కలిసి బీఎల్ఎఫ్ అభ్యర్థి సిద్ధిరాములుకు మద్దతుగా శనివారం ప్రచారం చేపట్టారు. ఇప్పటివరకు ఎమ్మెల్యేగా పోటీ చేసిన వ్యక్తులందరూ కార్మికుల కష్టాలు తెలిసిన వారు కాదని కార్మికుల కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి సిరిగాధ సిద్ధిరాములు బీఎల్ఎఫ్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని అతన్ని గెలిపించడానికి కార్మికులందరం కృషిచేయాలన్నారు.

బీడీ కార్మికులకు ఇండ్లిస్తాం..

కామారెడ్డి: ఇండ్లు లేని ప్రతి బీడీ కార్మికురాలికి ఇండ్లు నిర్మించి ఇస్తామని బీఎల్ఎఫ్ నాయకులు స్వామి,



ప్రచారం చేస్తున్న బీఎల్‌ఎఫ్ నాయకులు

భూమయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బిబిపేట మండలంలోని ఉప్పరపల్లి, ఇస్సనగర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

మంగళ్‌పహాడ్‌లో కాంగ్రెస్ ప్రచారం



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా రామ్మోహన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుంట శ్రీనివాస్, రంజిత్ గౌడ్, జయరాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

నవతెలంగాణ-కామారెడ్డి

అభివృద్ధిని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్నా రాజేశ్వర్ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 34 వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు ప్రజల జీవన విధానాన్ని మార్చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్ తనయుడు

నవతెలంగాణ-వర్ని

మండలంలోని నెహ్రూనగర్ గ్రామసర్పంచ్ సత్తిబాబు కుమారుడు శనివారం కాంగ్రెస్‌లో చేరాడు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

హన్మంత్‌షిండే గెలుపే లక్ష్యం



మైనార్టీ ప్రత్యేక కమిటీ నాయకుల సమావేశం

నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ బీఆర్ఎస్ అభ్యర్థి హనుమంతు షిండే గెలుపే తమ లక్ష్యమని మద్నూర్ ఉమ్మడి మండల మైనారిటీలు తెలిపారు. శనివారం మద్నూర్ మండలంలోని సుల్తాన్‌పేట్ గ్రామంలో మైనార్టీ ప్రత్యేక కమిటీ నాయకులు సమావేశం నిర్వహించారు. మద్నూర్ ఉమ్మడి మండలంలోని నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండలం కలిసి బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేకంగా మైనార్టీల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు మద్నూర్, డోంగ్లి పరిధిలోని గ్రామాల నుంచి ముఖ్యమైన నాయకుల పేర్లను కమిటీలో చేర్చారు. ప్రత్యేక కమిటీలో ప్రముఖ మైనార్టీ నాయకులు నిజాముద్దీన్, మేనూర్ మహిముద్దీన్, సుల్తాన్ పేట్ దావూద్, సుల్తాన్ పెట్ మహమ్మద్ పటేల్, శాఖాపూర్ గఫర్, చిన్న షక్కర్గా హైమాద్‌హుస్సేన్, పెద్దటాక్లి ఎంకే పటేల్, శాఖాపూర్ చాంద్ పటేల్, ఈలేగావ్ చాంద్ పాషా, పెద్దతడగూర్ కాజామియా, హండెకేలూర్ హాఫ్సర్ పటేల్, ఎన్బీరా బాబు మియా, మల్లాపూర్ సలీం, సుల్తాన్‌పేట్ గఫర్ పటేల్, మొల్లబాబు, పెద్దఎక్లారా సౌలమియా, మద్నూర్ సుల్తాన్ తదితరులను నియమించారు.

రెంజల్‌లో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం గడప గడపకు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పి.సుదర్శన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జ్ సయ్యద్ సల్మాన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కార్తిక యాదవ్, గైన కిరణ్, చిలుక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దూపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.సుదర్శన్ రెడ్డినీ అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని కోరుతూ విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబన్న, గంగాధర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటికి ప్రచారం

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలోని 61వ బూత్‌లో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గాదారి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. గడపగడపకు బి.ఆర్.ఎస్ చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టబోయే పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పావలా అభివృద్ధి చేయకుండా.. పెద్ద పెద్ద మాటలు చెబుతున్నరు

● మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ- నవీపేట్

తాము పది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిలో టిఆర్ఎస్ ప్రభుత్వం పావలా శాతం కూడా చేయకుండా పెద్ద పెద్ద మాటలు చెబుతుందని ప్రజలు నమ్మి మూడోసారి మోసపోవద్దని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణపూర్, హనుమాన్ ఫారం, పోతంగల్, అబ్బాపూర్ (బి), అబ్బాపూర్ తాండ, మట్టయ్య ఫారం, శివతాండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ మేనిఫెస్టోతోనే పేద ప్రజల సంక్షేమం జరుగుతుందని అన్నారు. ఇసుక, రైతుల ధాన్యం అమ్ముకొని అవినీతి సొమ్ము సంపాదిస్తున్న షకీల్ కు ఈసారి ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. బిజెపి లీడర్లు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. సీఎం కేసీఆర్ వియ్యంకుడి గ్రామంలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. కోడలు కవిత ఉన్న ఏమీ చేయకపోవడం గ్రామస్తుల దౌర్భాగ్యం అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సుధాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, బాబు, బాల్రాజ్ గౌడ్, బేకరీ సాయిలు, రవి తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి

అధికారులు డుమ్మా

నవతెలంగాణ-నసురుల్లాబాద్

మండలంలో మూడు నెలలకు ఒకసారి చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించేందుకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తూ ఉంటారు. అలాంటి సమావేశానికి డివిజన్ అధికారులు డుమ్మా కొట్టడంతో తూతూ మంత్రంగా నిర్వహించి ముగించారు. శనివారం ఎంపిడిఒ రైతు వేదిక కార్యాలయంలో ఎంపిపి పాల్త్య విఠల్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ, నీటిపారుదలశాఖ, ఐసిడిఎస్, ఆర్అండ్‌బి, వైద్యారోగ్యశాఖ, విద్యుత్తు శాఖ ఇతర శాఖల కింది స్థాయి అధికారులు రావడంతో మండల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ స్థాయి అధికారులు గైర్హాజరు కావడంపై ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సమావేశానికి సంబంధిత అధికారులు గైర్హాజరై, దిగువస్థాయి సిబ్బందిని పంపించడంపై సభ్యులు మండిపడ్డారు. వచ్చిన వారు కూడా సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలా పలుశాఖల అధికారులు తూతుమాత్రంగా నివేదికలు చదివి వెళ్లిపోయారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి ప్రభాకర్ రెడ్డి, తహసీల్దార్ రాజు, ఎంపిఓ రాము, సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి పాల్త్య విఠల్

సుప్రీంకోర్టులో పిటిషన్‌పై ఆగ్రహం

- నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ ఎదుట నిరసన చేపట్టిన కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ-బోధన్

నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ భూములు, ఆస్తుల విక్రయానికి ఫ్యాక్టరీ యాజమాన్యం శుక్రవారం సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడంతో బోధన్ నిజాంషుగర్ కార్మికులు శనివారం ఫ్యాక్టరీ ఎదుట ఫ్యాక్టరీ యాజమాన్యం తీరుకు తమ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు, ఉపేందర్, రవిశంకర్ గౌడ్ మాట్లాడుతూ.. నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ ఖాళీ స్థలాలను అమ్మకానికి అనుమతి ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేసి తద్వారా వచ్చిన డబ్బులతో బ్యాంక్ అప్పులు కడతామని యాజమాన్యం పిటిషన్‌లో పేర్కొందని తెలిపారు. దీనిని నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్మికుల 9 సంవత్సరాల బకాయి వేతనాలు చెల్లించాలని, కార్మికులను ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో విలీనం చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నిజాం డెక్కన్ షుగర్స్ ఫ్యాక్టరీ యాజమాన్య ఇప్పటి వరకు 40 మంది కార్మికులు చనిపోయినా పట్టించుకోలేదని, ఎంతోమంది కార్మికులు అనారోగ్యంతో బాధపడుతున్నా పట్టించుకోలేదని కానీ ఫ్యాక్టరీ భూములు మాత్రం కావాలా అంటు మండిపడ్డారు. ఆస్తుల అమ్మకం ద్వారా దాదాపుగా రెండు వేల 500 కోట్ల రూపాయల ఆదాయం సేకరించి కార్మికులకు మాత్రం కుచ్చుటోపీ పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. 2002లో మూడు ఫ్యాక్టరీలను అక్రమ పద్ధతుల్లో 60 కోట్లకు తీసుకొని అక్రమాలకు పాల్పడిందని 2007లో సభా సంఘం వెల్లడించిందని పేర్కొన్నారు. ఆస్తులకు యాజమాన్యానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని కార్మికులకు రావాలసిన బకాయిలను ఇప్పించాలని, కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ నాయకులు బాలకృష్ణ, భాస్కర్, రఘు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న నాయకులు

ఘనంగా స్త్రీ శక్తి దివస్



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్ హైస్కూల్లో స్త్రీ శక్తి దివస్ ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా స్వయంపాలన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్యవాహ సాయినాథ్ హాజరై ఝాన్సీ రాణి శక్తి సామర్థ్యాలను ఈనాటి బాలికలు ఏ విధంగా అందిపుచ్చుకోవాలో విద్యార్థులకు వివరించారు. అలాగే స్వయంపాలన దినోత్సవంలో 10వ తరగతి విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు ఝాన్సీ రాణి వేషధారణలో ఎంతో అలరించారు. పాఠశాల కమిటీ సభ్యులు సిరిగాద శంకర్, విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ పక్కి శ్రీనివాస్, ఎస్.ఎన్.చారి, పాఠశాల ప్రధానాచార్యులు నల్ల నాగభూషణం, అకాడమిక్ ప్రిన్సిపాల్ నాగేష్, ఆచార్య బృందం పోషకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్ణంతో బుల్లి వరల్డ్ కప్

- 3 మిల్లిమీటర్ల వెడల్పు, 6 మిల్లిమీటర్ల ఎత్తు
- గతంలో 6 బియ్యపు గింజలపై సువర్ణ అక్షరాలతో జాతీయ గీతం రాసి ఖ్యాతి చాటుకున్న గుమ్మిర్యాల్ వాసి రామోజీ మారుతి



నవతెలంగాణ-ఏర్గట్ల

నిజామాబాద్‌జిల్లా ఏర్గట్ల మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన స్వర్ణకారుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, రామోజీ మారుతి క్రికెట్ పై అభిమానంతో బుల్లి వరల్డ్ కప్ తయారుచేశాడు. దీనికోసం 22 క్యారెట్ల 50 మిల్లి గ్రాముల బంగారం వాడి 3 రోజులు శ్రమించి 3 మిల్లి మీటర్ల వెడల్పు,6 మిల్లి మీటర్ల ఎత్తుతో వరల్డ్ కప్‌ను తయారుచేశారు. కప్పుపై ఐసీసీ వరల్డ్ కప్-2023 అని సువర్ణ అక్షరాలతో రాసి, వరల్డ్ కప్ కళా ఖండాన్ని తయారుచేసినట్లు తెలిపారు. టీమిండియా ఫైనల్లో వరల్డ్ కప్ గెలిస్తే జట్టు సారథి రోహిత్ శర్మకు కప్‌ను అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నో సూక్ష్మ కళాఖండాలను సష్టించిన రామోజీ మారుతి, ప్రత్యేకంగా ఆరు బియ్యపు గింజలపై 133 బంగారు అక్షరాలతో జాతీయ గీతాన్ని రాసి భళా అనిపించుకున్నారు. దేశంలో మొట్టమొదటి సారిగా ఇలా చేయడంతో అప్పట్లో రాష్ట్రపతి చేతుల మీదుగా ఆయన అవార్డు తీసుకున్నారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం గోల్కొండ కోటలో ఆయనను సత్కరించి అవార్డును అందించారు.


రామోజీ మారుతి

జుక్కల్ బరిలో 17 మంది అభ్యర్థులు

- పదిమంది పార్టీల అభ్యర్థులు.. ఏడుగురు స్వతంత్రులు
- పోటీపడే అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు
- ముమ్మరంగా ప్రచారం

నవతెలంగాణ-మద్నూర్

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో మొత్తం 17 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరిలో పదిమంది వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు కాగా.. ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. వీరందరికీ ఎన్నికల అధికారులు గుర్తులను కేటాయించారు. పార్టీల అభ్యర్థులకు పార్టీల గుర్తులు రాగా, ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులకు ప్రైవేటు గుర్తులు కేటాయించారు. ఇప్పటికే పదిమంది అభ్యర్థులు పార్టీల గుర్తుతో ప్రచారాలు ముమ్మరం చేయగా.. ఇక స్వతంత్ర అభ్యర్థులు వారికి గుర్తులు కేటాయించడంతో వారు కూడా ప్రచారం చేపట్టారు. దీంతో జుక్కల్ నియోజకవర్గంలో ప్రచార వేడి జోరందుకుంది.

స్థానికుడికే పట్టం కట్టండి

- మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్

నవతెలంగాణ-లింగంపేట్

ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు స్థానికులకే పట్టం కడతారని మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జనార్ధన్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు తెలివైన ఓటర్లని.. స్థానికులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని ఆయన అన్నారు. ఇతర ప్రాంతాలనుంచి వచ్చినవారికి ఓట్లతో తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్‌కు ప్రజలు రెండోసారి పట్టం కడతారన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర ఏ రాష్ట్రాల్లో లేవని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో నిరుపేదలకు మేలు చేకూరుతుందన్నారు. అనంతరం రాంపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎదురుగట్ల సంపత్‌గౌడ్, అశోక్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఫారుక్, వార్డు సభ్యులు అంజాదుస్సేన్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, శ్రీకాంత్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే జనార్దన్‌గౌడ్

బైక్ దొంగను పట్టుకున్న స్థానికులు

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రంలోని బస్టాండ్ ముందల గల ఆర్టీసీ పెట్రోల్ పంపు వద్ద నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని దొంగలించి తీసుకొని వెలుతున్న దొంగను స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్నూర్ మండలం సోమూర్ గ్రామానికి చెందిన యాదవ్‌రావు తన ద్విచక్ర వాహనం ఏపీ25జే 6478 పై బిచ్కుంద మండల కేంద్రానికి తన పని నిమిత్తం రాగా ఆర్టీసీ బస్టాండ్ ముందర గల పెట్రోల్ పంపు వద్ద తన ద్విచక్ర వాహనం లాక్ చేసి కొద్ది దూరంలో తన సహచరులతో టీ తాగడానికి వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన హజ్గుల్ గ్రామానికి చెందిన నవాజ్ ద్విచక్ర వాహనం తాలం పగులగొట్టి దొంగలించిన బైక్ పై వెళుతుండగా గమనించిన స్థానికులు వెంబడించి పట్టుకుని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు ద్విచక్ర వాహనం దొంగలించిన వ్యక్తిని పోలీస్ స్టేషన్ తీసుకెళ్లారు. గత 15 రోజుల క్రితం బస్టాండ్ ప్రాంతంలో పార్క్ చేసిన ట్రాక్టర్‌ను ఒక ద్విచక్ర వాహనాన్ని దొంగలించాడని పోలీసులు దొంగతనం చేసిన వ్యక్తి ని పట్టుకొని వదిలేసినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ మధ్యనే మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాల దొంగతనం, బయట పార్క్ చేసిన వాహనాలు నుంచి పెట్రోల్ దొంగతనం ఎక్కువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

